# :: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (15.11.2020)

**01.** పల్లవి : పట్టము గట్టితి వింక బ్రతుకరయ్యా ।
చిట్టకాలు లేవు మీకు శ్రీ వేంకటేశుడా ॥ ॥ పట్టము ॥

**02.** చరణం : అలమేలు మంగకు సింహాసనము నీవురము ।
కలిత హారములే సింగారపు దండలు ।
తొలకు నీ హస్తములే తోరణ గంభములు ।
చెలిరాజ్యమే నీవు శ్రీ వేంకటేశుడా ॥ ॥ పట్టము ॥

**03.** చరణం : పరగు తులసిదండ పచ్చతోరణ మాపెకు ।
మెరుగు కౌస్తుభమణి మించుటద్దము ।
గరిమ నీ సొబగులు కప్పములు కానికలు ।
సిరులు నీ కూరిములు శ్రీ వేంకటేశుడా ॥ ॥ పట్టము ॥

**04.** చరణం : సంతతమైన విందులు సారెనీమోవి తేనెలు ।
వింతరతి భోగములు వినోదాలు ।
కొంత నియ్యారును బొడ్డుకుంచెయు కాళాజి ।
చెంతలనన్నీ నమరె శ్రీ వేంకటేశుడా ॥ ॥ పట్టము ॥